నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం | డిసెంబర్ 25, 2023 | www.navatelangana.com

బాధితుడికి ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న 57వ డివిజన్ సమ్మయ్యనగర్‌కు చెందిన పి.రాజేష్‌కు రూ.5 లక్షల ఎల్‌ఓసిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శనివారం అందించారు. రాజేష్ మూత్రపిండాలు పాడైపోగా వాటి మార్పిడి, చికిత్స నిమిత్తం రూ.10 లక్షలు ఖర్చు అవుతాయని వైద్యులు చెప్పడంతో బాధితులు ఎమ్మెల్యేను సంప్రదించగా రూ.5 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వస్తువు కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మట్టెవాడ



వినియోగదారుడిగా చెల్లించే మొత్తానికి సమానమైన నాణ్యతతో కూడిన వస్తువులను అడిగి తీసుకోవాల్సిన బాధ్యత వినియోగదారుడి హక్కుగా ఉందని డిస్టిక్ లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కమిషనర్ రాజేశ్వర్, టీఎస్ ఎన్‌పిడిసిఎల్ వరంగల్ డివిజన్ ఇంజనీర్ మల్లికార్జున్ వినియోగదారులకు సూచించారు. 37వ జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ నగరంలోని రోటరీ క్లబ్ లో ది నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ వరంగల్ డివిజన్ చైర్మన్ దేవా సాంబమూర్తి ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ లీగల్ మెట్రోలోజీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఏడిఏ సారంగం, చైర్మన్ సాయి రమేష్, రామానుజ స్వామి, అనిత రెడ్డి, సెక్రెటరీ రామ్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా చివరి ఆయకట్టు కాలువలు

- **ఈ సారైనా ఆయకట్టు చివరి వరకు సాగునీరందేనా ?**
- **అయోమయంలో అన్నదాతలు - చోద్యం చూస్తున్న అధికారులు**



నవతెలంగాణ-ఖానాపురం

అస్తవ్యస్తంగా ఉన్న పాకాల చెరువు నుండి చివరి ఆయకట్టుకు సాగునీరందుతుందో లేదోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాకాల చెరువులో 23 ఫీట్ల నీటి నిల్వ ఉంది. చెరువు కింద ఉన్న ప్రధాన కాలువలైన సంగెం కాలువ, మాటువీరారం, తుంగబంధం, పసు నూరి సం ఘం కాలువల ద్వారా సుమారు 32 వేల ఎకరాలకు నీరందు తుంది. పాకాల చెరువు నుండి నాటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో గోదారి జలాలను పాకాలకు తరలించి రెండు పంటల సాగును రైతులకు కానుకగా ఇచ్చారు. గత ఏడాది బీఆర్ఎస్ అధికారంలో ఉండి పాకాల ఆయకట్టు కింద యాసంగి పంట సాగుకు పూర్తి త్రైబందిని ఖరారు చేసింది. పాకాల చెరువు నుండి నీటిపారుదల ప్రధాన కాలు వలలో తుంగ, గుర్రపుడెక్క పేరుకు పోయి, కాలువల శాశ్వత నిర్మాణం చేపట్టక చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీరందక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయకట్టు రైతులు వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడి తిరిగి రాక సమయానికి పంటపొలాలకు నీరు అందక కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో నాడు అధికారం లో ఉన్న పెద్ది సుదర్శన్‌రెడ్డి తన సొంత నిధులతో మండల నాయకుల సహకారంతో పలుమార్లు ప్రధాన కాలువలను మరమ్మత్తులు చేయించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మళ్లీ అధికారం లోకి వస్తే శాశ్వత పంట కాలువలు నిర్మాణం చేపడతానని రైతులకు హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం మారడంతో కాలువల నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

ఇటీవల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ప్రస్తుత సంవత్సరం కూడా యాసంగి పంటకు పూర్తి త్రైబందని ఖరారు చేశారు. యాసంగి పంట సాగు రైతుల నెత్తి మీదకు రావడంతో చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీరు అందేనా? పంట చివరిదశలో ఎండిపోతాయా? అనే అనుమానాలు రైతుల నుండి వ్యక్తం అవుతున్నాయి. చివరి ఆయకట్టు రైతులు యాసంగి పంట సాగు చేయాలా? వద్దా? అనే సందిగ్ధంలో ఉన్నారు.

మండల నాయకులు అధికారులు స్పందించి కాల్వలకు పూర్తిస్థాయి మరమ్మత్తులు చేసి, చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీరు అందేలా తగు చర్యలు తీసుకోవాలని, ప్రధాన కాలువలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టి యాసింగ్ పంటకు పూర్తిస్థాయిలో నీరు అందించి రైతులకు అండగా నిలవాలని పలు రైతులు కోరుకుంటున్నారు.

రైతులు అధైర్యపడవద్దు : శాఖమూరి హరిబాబు



మండల రైతులు అధైర్యపడవద్దు. చివరి ఆయకట్టు పొలాల వరకు నీరు అందిస్తాం. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రానున్న రెండు రోజుల్లో నీటి పారుదల కాలువలను మరమ్మత్తు చేపిస్తాం. రైతులకు మేము అండగా ఉంటాం.

యాసంగి పంటలకు

సరిపోను నీరు : ఇరిగేషన్ డిఈ రమేష్



పాకాల చెరువులో 23 ఫీట్ల నీరు నిల్వ ఉంది. యాసింగి పంట పొలాలకు నీరు సరిపోతుంది. కానీ కాకతీయుల కాలం నాటి కాలువల కారణంగా చివరి ఆయకట్టు రైతులు కొంతమేర పంట పొలాలకు నీరు అందక ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉంది.చివరి ఆయకట్టు వరకు నీరు అందించడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తాం.

ఎంపీల సస్పెన్షన్‌ను తీవ్రంగా ఖండించాలి : సీపీఎం

- **ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా**



నవతెలంగాణ-మట్టెవాడ

ఇటీవల పార్లమెంటులో జరిగిన అప్రజాస్వామిక బిజెపి విధానాలను తీవ్రంగా ఖండించాలని, ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని ప్రజాస్వామిక వాదులంతా తీవ్రంగా ఖండించాలని కోరుతూ సీపీఎం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలో పోస్టాఫీస్ జంక్షన్‌లో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, సీపీఎం కార్యకర్తలు పలు డిమాండ్లతో కూడిన జెండాలు పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 141 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం దాన్ని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను ఖండించాలని, పార్లమెంటులో భద్రత వైఫల్యంపై ప్రధాని మోడీబాధ్యత వహించాలని, మోడీ వ్యతిరేక విధానాలు నశించాలని , డిమాండ్లతో కూడిన పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అప్రజాస్వామ్య విధానాలను అవలంబిస్తూ నేడు దేశాన్ని ప్రజాస్వామ్య విధానాలే కాగా భారత రాజ్యాంగానికి ప్రజాస్వా మ్య, లౌకిక విధానాలను వ్యతిరేకంగా బిజెపి తీసుకున్న విధానాలతో పార్లమెంట్‌లో వ్యవహరిస్తున్న తీరును బిజెపి ఏకపక్ష ధోరణులు నేడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెన్షన్ చేయడం సరికాదన్నారు. వెంటనే ఆ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని అన్నారు.

దేశంలోనే ప్రజాస్వామిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజలంతా ఈ ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ప్రమాదం నుండి కాపాడుకోవాలని మోడీకి హటావో దేశ్ కి బచావో అనే నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లి ప్రజలలో చైతన్యం నింపాలని దానికోసం బిజెపి ఏకపక్ష విధానాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. తక్షణమే ఎంపీలపై సస్పెన్షన్ వేటుఎత్తివేయాలని అన్నారు లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా మరింత ఉధతంగా చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, వలదాసు దుర్గయ్య, నాయకులు ప్రశాంత్, కట్టప్ప, జుబేదా, బేగం, మహేష్, ఉదయ్, కిరణ్, అరుణ్, సాయి, ప్రవీణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇంటర్మీడియట్ విద్యార్థినితో అసభ్యకరంగా ప్రవర్తించిన భీమారం శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ బూర సురేందర్‌గౌడ్‌పై చర్యలు తీసుకుని కళాశాల గు ర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆది వారం బీఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్,ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, ఎస్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ శ్రీ చైతన్య జూనియర్‌కాలేజ్ చైర్మన్ బూర సురేందర్‌గౌడ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆయనను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య జూని యర్ కళాశాల గుర్తింపు రద్దుచేసి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.గురువులు విద్యార్థుల పట్ల అస భ్యంగా ప్రవర్తిం చడం సభ్య సమాజం సిగ్గుతో తల దించుకునే పరిస్థితి హన్మకొండలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నెలకొందన్నారు. ఇలాంటి సమస్యలు జరుగుతున్నప్పటికీ సంబంధిత జిల్లా వి ద్యాశాఖ అధికారి కార్పొరేట్ కళాశాలలకు తొత్తుగా వ్యవహరిస్తూ అనేక సమస్యలతో విద్యార్థులు ఇ బ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడం, ప ర్యవేక్షించాల్సినఅధికారులు చోద్యం చూస్తుండడం తో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతు న్నాయన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శ్రీ చైతన్య కళాశాల గుర్తింపు రద్దుచేసి కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తిక్, శివకు మార్, ప్రశాంత్, కిరణ్‌యశ్వంత్,ప్రమోదు,వినయ్ పాల్గొన్నారు.

ఎల్ఐసీని ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం మానుకోవాలి : నాయిని

నవతెలంగాణ-హన్మకొండ



దేశంలో అత్యంత విజయవంతంగా నడుస్తున్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థను ప్రైవేటుపరం చేసే ప్రయత్నం కేంద్రం మానుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, వరంగల్ డివిజన్ 37వ వార్షిక సదస్సు ఆదివారం బాలసముద్రంలోని డివిజనల్ ఆఫీసులో జరిగింది. ఐసీయూ వరంగల్ డివిజన్ ప్రెసిడెంట్ కామ్రేడ్ వి.కళ్యాణి ఈ సదస్సుకు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ప్రజల మౌలిక వసతులను కల్పించడానికి ఎల్ఐసి కేంద్ర ప్రభుత్వానికి పెట్టుబడులను సమకూర్చి ఎంతో చేయూతనిస్తుందన్నారు. ఇలాంటి జీవిత బీమా సంస్థను ప్రైవేటు పరంచేయాలని ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం లాభాల బాటలో నడుస్తున్న సంస్థలని ప్రైవేట్ పరం చేస్తే పార్లమెంట్లో అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశాలకు ముఖ్యవక్త గా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పూర్వ ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్, బిఎస్ రవి, ట్రెజరర్, ఏఐఐఇఏ సంయుక్త కార్యదర్శి కామ్రేడ్ జి తిరుపతయ్య లు హాజరయ్యారు. సభను ఉద్దేశించి మొదట కే వేణుగోపాల్ మాట్లాడుతూ బీమా వ్యాపారంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం మూలంగా దేశంలో సుమారు 24 ప్రైవేట్ జీవిత బీమా కంపెనీలు ఏర్పడ్డాయి. వీటికి ప్రోత్సాహం మరియు ఆసరాను ఇచ్చే విధంగా కొన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఎల్ఐసి పై దుష్ప్రచారం చేశాయని ఎల్ఐసి ఒక 'తెల్ల ఏనుగు'అని అది కదలలేక కనీసం నడవలేని స్థితికి పోతుందని ఎద్దేవా చేశాయి. కానీ ఎల్ఐసి, మీడియా దుష్ప్రచారాన్ని, దురాలోచనలను, అంచనాలను పటాపంచలు చేసి గడిచిన 24 ఏళ్ల నుండి ఊహించలేని అభివృద్ధిని సాధించి, ఏ ప్రైవేటు బీమా సంస్థలను దరిదాపులోకి రానివ్వకుండా పరిగెడుతుందని, మార్కెట్ లీడర్‌గా ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు. అలాగే ఏఐఈఏ ట్రెజరర్ బిఎస్.రవి మాట్లాడుతూ ఎల్ఐసి ఎంతో అభివృద్ధి సాధించిందని, తదనుగుణంగా ఎల్ఐసి లోని ఉద్యోగులకు మంచి వేతనసవరణను అందించడం లేదని ఎల్ఐసి ఉద్యోగులు ఉద్యమ బాటపట్టి వేతన సవరణ డిమాండును సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య మాట్లాడుతూ ఎల్ఐసి లో పాలసీదారుల సేవలో ట్రేడ్ యూనియన్లు చాలాకీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఒక ట్రేడ్ యూనియన్ తమ ఉద్యోగులకు సంబంధించిన జీతభత్యాలు ఇతర అంశాల గురించే కాకుండా. సేవలు మరింత మెరుగుపరచడానికి ఆలోచన చేస్తూ రాబోయే రోజులలో సర్వీస్ కాంపెన్స్. న్యూ బిజినెస్ క్యాంపెయిన్స్, ఉద్యోగుల ద్వారా చేపిస్తూ, పాలసీదారులకు,వాటాదారులకు మరింత సేవలు అందించాలని కోరారు.

సిఐటియు వరంగల్ పట్టణ వైస్ ప్రెసిడెంట్ జి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, మత ప్రాతిపదికన దేశ ప్రజలను విడగొడుతూ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మహాసభలో వరంగల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి భాస్కర్, వరంగల్ డివిజనల్ అధ్యక్షులు కస్తూరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం బి శ్రీహరి వందన సమర్పణతో 37వ మహాసభ ముగిసింది.

శ్రీచైతన్యలో చైర్మన్ కామక్రీడపై పోలీసులు సీరియస్

- **దళిత విద్యార్థినీ లైంగిక వేధింపుల కేసులో ఇద్దరి అరెస్టు**
- **ఫోక్సో, అట్రాసిటీ కేసులు నమోదు**
- **కళాశాల అనుమతుల రద్దుకు విద్యార్థి సంఘాల డిమాండ్**

నవతెలంగాణ-హసన్‌పర్తి



భీమారం శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థినీలపై కామక్రీడకు పాల్పడిన ఘటనపై వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూ సీరియస్‌గా తీసుకున్నారు. ఘటన జరిగిన వెంటనే ఫిర్యాదుపై 24 గంటల్లోనే కళాశాల చైర్మెన్ బూర సురేందర్‌గౌడ్‌తో పాటు అతనికి సహకరించిన శ్రావణ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు హన్మకొండ ఏసీపీ వెల్లడించారు. ఆదివారం కేయూ పోలీసు స్టేషన్ ఆవరణలో ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య అధ్యక్షతన నిందితుల అరెస్టును చూపి వివరాలను వెల్లడించారు.

పోలీసుల కథనం ప్రకారం... హసన్‌పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన బూర సురెందర్‌గౌడ్‌కు ఇద్దరు భార్యలు, ఇద్దరు పిల్లలు. భీమారం బొడ్రాయి సమీపంలోని నాలుగు అంతస్తుల స్వంత భవనంలో బూర సురేందర్‌గౌడ్ తన ఇద్దరు భార్యలు రేణుక, సంధ్యతో పాటు తన ఇద్దరు పిల్లలతో కలిసి బాలికల రెసిడెన్షియల్ కళాశాలను నిర్వహిస్తున్నాడు. కళాశాల చైర్మెన్‌గా బూర సురేందర్‌గౌడ్ గత కొన్ని నెలల నుండి ఆదే కాలేజీలో చదివే ఒక అమ్మాయిని లోబర్చుకొని శారీరకంగా అనుభవించాలని ఆకాంక్షించాడు. అమ్మాయికి కాలేజీ ఫీజు మాఫీ చేస్తానని, డబ్బులు కూడా ఇస్తానని ఎలాగైనా తన శారీరక వాంఛ తీర్చాలని తరుచు వేధించేవాడు. ఎంతకి ఆ అమ్మాయి అందుకు అంగీకరించలేదు. దీంతో చెన్నారావుపేటకి చెందిన ఇదేకళాశాల మెస్ ఇంచార్జ్ దొంతిశ్రావణ్ చెప్పగా అతను కూడాసహకరిస్తానని చెప్పినాడు. ఆమెను ఎలాగైనా లోబరచుకోవాలని మెస్ ఇంచార్జ్ శ్రావణ్ ద్వారా పలుమార్లు పిలిపించుకోవడం ద్వంద్వ అర్థాలతో మాట్లాడినా ఆమె సహకరించేది కాదు. అంతేకాకుండా హాస్టల్‌లో ఉండే అందమైన అమ్మాయిలను నయానా భయానా లోబర్చుకొని వారిని శారీరకంగా అనుభవించాలని ఉద్దేశంతో చాలామంది ఎడల అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. బాదితులు ఎవరికి చెప్పినా చంపుతానని, కాలేజీ నుండి పంపిస్తానని, పరీక్షల్లో ఫెయిల్ చేస్తానని భయపెట్టేవాడు.

ఈ నెల 22న రాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలోశ్రావణ్‌తో ఫోన్ చేయించి బాధిత అమ్మాయిని గ్రౌండ్ ఫ్లోర్‌కి పంపించమని చెప్పించగా ఆమె తన స్నేహితురాల్లను తీసుకొని గ్రౌండ్ ఫ్లోర్‌కి వచ్చింది. తను నా మాటలు వినడం లేదని కోపంతో ఇష్టం వచ్చినట్లుగా బూతు మాటలు తిట్టి నీ అంతు చూస్తానని బెదిరించాడు. ఆమెతో వచ్చిన మరో అమ్మాయి అడ్డురాగా ఆమెను సురేందర్ చేతులతో కొట్టి కాలేజీ నుండి సురేందర్, శ్రావణ్‌లు పారిపోయారు. కాలేజీ ముందు విద్యార్థిసంఘాలు, అమ్మాయిలు పెద్ద ఎత్తున గొడవ చేస్తున్నారని కేయూ పోలీస్ స్టేషన్‌లో వారిపై కేసు పెట్టినారని తెలిసి ఆదివారం సురేందర్ కారులో సురేందర్, శ్రావణ్‌లు కలిసి వడ్డేపల్లి చర్చ్ ముందుకు రాగా మేము పట్టుకొని సురేందర్ కారును స్వాధీన పర్చుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు.

ఘనంగా సీపీఐ వార్షికోత్సవం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

సిపిఐ 99 వ వార్షికోత్సవం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి ఊట్కూరి రాములు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ జిల్లాలో భారీ పరిశ్రమలు, ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించుటకు కృషి చేయాలని, యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం విద్య వైద్యం అందించాలని ,అండర్ డ్రైనేజీ, దేవాదుల ప్రాజెక్టు అసంతృప్తిగా మిగిలి ఉన్న దాన్ని పూర్తి చేయుట, పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆదరి శ్రీనివాస్, కర్ర లక్ష్మణ్, వెంకటరమణ, మర్రి శ్రీనివాస్, శనగరపు రాజ్ కుమార్, తండా ముండయ్య, నిమ్మల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలెక్టెడ్ గవర్నర్‌గా భారతి

నవతెలంగాణ-పర్వతగిరి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖ సాగర తీరం ఆంధ్ర యునివర్సిటీలో వివిధ దేశాల, రాష్ట్రాల వాకర్స్ సంఘాల సమక్షంలో, వాకర్స్ ఇంటర్నేషనల్ - జరిగిన కన్వెన్షన్ లో వాకర్స్ ఇంటర్నేషనల్-303 (17 జిల్లాలు)తో ఎలెక్టెడ్ గవర్నర్ గా వరంగల్ జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడా విజేత, టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కూరాకుల భారతి ఆదివారం ప్రమాణ స్వీకారం చేరు. ఈ సందర్భంగా జిల్లా కు చెందిన కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే దొంతిని కలిసిన వీవోఏలు

నవతెలంగాణ-నెక్కొండ

నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డిని స్వగృహం నందు మహిళా సంఘాల వివోఏలు కలిసి బోకే ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నెక్కొండ మండల వివోఏల యూనియన్ సభ్యులు అధ్యక్షులు పోశాల యకంబ్రం, కార్యదర్శి సమ్మెట అనిత, కోశాధికారి కొంకల సతీష్, యూనియన్ సభ్యులు పెండ్యాల శ్రీలేఖ, ఇదునూరి వెంకటరమణ, మూసిని అరుణ,రజిత, సుభాషిణీ, మహేందర్ రెడ్డి, విజయ్, సూర్య, శోభ, రమ్య సుధా, శ్రీను, కవిత పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ 6వ డివిజన్ లష్కర్ బజార్ బిఈడి కాలేజీ వద్ద ఏర్పాటు హీరాలాల్ సూపర్ మార్కెట్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆగర్తిదీ శివాజీ, బొమ్మతి విక్రమ్, సీనియర్ నాయకులు బాబాభాయి, ఎదులాపురం లక్ష్మణ్ , హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని లింగాపురంకు చెందిన మాందాటి బుచ్చిరెడ్డి (65) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పి శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతుని సోదరుడు మందాటి కుమార స్వామికి మధ్య భూమి, ఆస్తి తగాదాలు గత కొద్దిరోజులుగా జరుగు తున్నాయి. భూ తగాదాలో తన భూమి తనకు వస్తుందో రాదోనని తీవ్ర మనస్తాపంతో ఈ నెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, భార్య లక్ష్మి ఉన్నారు. మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయుసీకి మద్దతునివ్వాలి

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో ఆరు జిల్లాల పరిధిలో ఉన్న కోల్ బెల్ట్ ఏరియాలో ఈనెల 27న జరుగుతున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న ఏఐటియుసి అనుబంధ సంస్థ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

ఇందిరకు ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి

నవతెలంగాణ-వేలేరు

స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ కేటాయించాలని వేలేరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ముదిరాజ్ సంఘ ఇంచార్జి వణం సాంబయ్య ముదిరాజ్ కాంగ్రెస్ హైకమాండును, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.

17వసారి రక్తదానం చేసిన గుజ్జరి మహేష్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి 29 వ డివిజన్ కు చెందిన గుజ్జరి మహేష్ 17 వ సారి రక్త దానం చేసి పలువురి చేత శభాష్ అని పించుకు న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని అన్నారు.ఎవరైనా ప్రమాదాలకు గురి అయినప్పుడు, శస్త్ర చికిత్సల కోసం వెళ్ళితే రక్తం అవసరం పడినదని,రక్తం దొరకటం లేదని చెప్పిన సంఘటనలు చూసిన ప్పుడు భాద అనిపించి,కచ్చితంగా సుమారు ఆరు నెలలకు ఒక్క సారైనా రక్తాన్ని దానం చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు.ప్రతి ఒక్కరు మానవతా దక్పథంతో, సేవా భావంతో రక్త దానం చేయాలని అన్నారు.


పేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

ఎస్సీ కాలనీలో నిరుపేదలుగా ఉన్నటువంటి వితంతువులు, వద్ధులకు, వికలాంగులకు క్రిస్మస్ సందర్భంగా కొండపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్ ఆధ్వర్యంలో పాస్టర్ మంద తిమోతి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొక్కల నారాయణ మాదిగ, మాదాసు రజిని వేణు, నాయకులు మాదాసు సుదర్శన్, కట్కూరి ప్రవీణ్ కుమార్, బొజ్జ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ 58వ డివిజన్ వడ్డేపల్లి లోని ఇండియా పెంతకోస్తల్ చర్చ్ లో డివిజన్ అధ్యక్షుడు తాళ్ళపల్లి సుధాకర్, కాంగ్రెస్ నాయకుడు తాళ్ళపల్లి రవీందర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేనాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనల స్ఫూర్తితో దేశవాసులందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని. విశ్వ మానవ సౌభ్రాత్రానికి ప్రతీకగా అవతరించిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమని జాతి, కులమతాలకు అతీతంగా క్రిస్మస్ ప్రపంచంలో అందరికీ పండుగేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి విజయ్, తాళ్ళపల్లి మేరీ, తాళ్ళపల్లి ప్రసన్న, బొచ్చు రాజ్ కుమార్, ఎరాన్జికల్, ఎన్. లలితమ్మ,తాళ్ళపల్లి జయపాల్, ఫాథర్‌కోర్నేల్,ఆదాం పాల్గొన్నారు.

6వ డివిజన్ లష్కర్ బజార్‌లో...

హనుమకొండ 6వ డివిజన్ లష్కర్ బజార్‌లో చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా చర్చ్ లో పాస్టర్ సుప్రియ మరియు బిషప్ రూబెన్ మార్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు.

నడికుడ : మండలంలోని నర్సక్కపల్లిలో క్రిస్మస్ వేడుకను పురస్కరించుకుని రాజయ్య నివాసం నందు క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుంకజువ్వ కుమారస్వామి, గుర్రాల సాంబరెడ్డి, తలగంప రాజు, కోడెపాక అయిలయ్య, బుర్ర సురేందర్ గౌడ్, కేసిరెడ్డి రమణారెడ్డి, ముంజ విజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
సోమవారం డిసెంబర్ 25, 2023 www.navatelangana.com

డీకే శివకుమార్‌ను కలిసిన ఇందిర

- ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కర్ణాటక డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షులు డీకే శివకుమార్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదివారం ఇందిర విలేకరులతో మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలు సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరిస్థితులపై వివరించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. నియోజక వర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింగపురం అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంను కలిసిన కార్యకర్తలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



స్టేషన్‌ఘనపూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని నాగారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గొరిగేఅనిల్, మాజీ సర్పంచ్ గొరిగే మధర్, కొడా అంజనేయులు, గానుగుపాటిశ్రీనివాస్ రెడ్డి, దొమ్మాట రాజు, గొరిగే ఆంజనేయులు, కొలుపుల నాగరాజు, గడిపే యాకుబ్, భాస్కర్,శాడా మహేష్,కేమిడినరయ్య, మల్లేష్, బోట్ల ఆంజనేయులు, మల్లయ్య, మహేష్, రాజు, స్వామి, దశరథ, నరేష్, మేకల రాకేష్, కోలా చందు, సానికే శ్రీశైలం, మధు, సోషల్ మీడియా ఇంచార్జి, కందుల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు





అర్ధరాత్రి నుంచే సంబరాలు మొదలు
నేడు క్రిస్మస్ పర్వదినం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు, ప్రార్థనా మందిరాలను విద్యుత్ దీపాలతో, క్రిస్మస్ స్టార్‌లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రి నుంచే ముందస్తు క్రిస్మస్ ఏర్పాట్లుతో కళకళలాడుతున్నాయి. స్టార్‌లు, క్రిస్మస్ ట్రీలు ఏర్పాటు, ప్రత్యేక ప్రార్థనలు. దైవజనుల సందేశం కోసం, క్రిస్మస్ వేడుకల కోసం క్రైస్తవ జనులు సమాయత్తమయ్యారు. లోకమంతా ప్రేమను పంచడానికి ప్రపంచమంతా శాంతి సందేశం వినిపించడానికి మనుషుల్లో విద్వేషాలు రూపు మాపడానికి ఆ కరుణామయుడు క్రిస్మస్ రోజున మళ్లీ రావాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు.

క్రిస్మస్ వేడుకలకు అంతటా సిద్ధం

శాంతా క్లాజ్ బెలూన్ రంగుల రాట్నం, విద్యుత్ దీపాల కాంతులతో భక్తుల సందడి నెలకొంది. జిల్లాలోని ప్రసిద్ధ చర్చీలతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంత చర్చీలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబయ్యాయి. అత్యంత వైభవంగా జరుపుకునే ఈ పండుగకు చర్చీల ప్రతినిధులు తగిన ఏర్పాట్లు చేశారు. క్రిస్మస్ వేడుకలకు క్రిస్మస్ ట్రీకి ప్రత్యేక స్థానం ఉంది. త్రి కోణాకృతిలో ఉన్న ఈ ట్రీలో తండ్రీ, కుమార, పరిశుద్ధాత్ముడు ఐక్య రూపంలో ఉన్నారని అంటుంటారు. నక్షత్రం అనేది క్రీస్తు జననానికి సూచికగా భావిస్తారు.

మార్కెట్లంతా సందడి మయం

క్రిస్మస్ సందర్భంగా గృహ అలంకరణ సామాగ్రి క్రిస్మస్ ట్రీలు స్టార్లు కొంటున్న వారితో ఫ్యాన్సీ దుకాణాలు సందడిగా మారాయి. వస్త్ర దుకాణాలు, రెడీమేడ్ షాపులు జనంతో కిటకిటలాడుతున్నాయి. అర్ధరాత్రి నుంచే వేడుకలు ఆరంభమయ్యాయి. చల్లని వాతావరణం వెలుగు చిమ్ముతున్న కొవ్వొత్తులు, విద్యుత్ కాంతులు పండుగను ప్రతిఫలిస్తూ స్టాల్స్, ఇంటింటికి కానుకలు ఇస్తున్న క్రిస్మస్ తాత సందడి... గంభీరమైన గురువుల బోధనలు, మౌనంగా క్రైస్తవ భక్తుల ప్రార్థనలు, నోరూరించే కేకులు, అంతట ఉత్సాహంతో క్రిస్మస్ వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచి ఆరంభమయ్యాయి.

భిషిక్తుడిని ఆరాధించడం కిస్మస్

ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్మస్. యేసు ఈ లోక రక్షకుడిగా ఏతెంచి సమస్త మానవాళికి ఎదుటి వారితో ప్రేమ, దయ, కనికరం చూపుతూ...జీవించమని తన జీవితాన్ని మార్గదర్శకంగా చూపిన ఏసు క్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైనది. క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడం అని అర్థం. క్రైస్ట్ అంటే అభిషిక్తుడు...మస్ అంటే ఆరాధన, అభిషిక్తుడిని ఆరాధించడం అనేది క్రిస్మస్ పరమార్థ.ం.



క్రిస్టమస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

పాలకుర్తి : క్రిస్టమస్ వేడుకలకు మండలంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. సోమవారం జరిగే క్రిస్టమస్ వేడుకల సందర్భంగా పాలకుర్తిలో గల కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో గల కార్మెల్ చర్చి, పాలకుర్తిలో గల హెబ్రోన్, అపో సలిక్, శాతాపురంలో గల బెతెస్త ప్రార్థనా మందిరంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు. క్రిస్టమస్ వేడుకల సందర్భంగా చర్చిలలో క్రైస్తవ మత పెద్దలు సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు నిర్వహిస్తారు. మండల కేంద్రంలో గల కార్మెల్ కాన్వెంట్ స్కూల్లో గల కార్మెల్ చర్చిలో క్రిస్టమస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు చర్చి ఫాదర్ రాజిరెడ్డి, కార్మెల్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ లిజ్ బెత్ లు ఏర్పాట్లు పూర్తి చేశారు.

క్రిస్మస్ పండగ కిట్లు పంపిణీ

కేసముద్రం రూరల్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన చర్చిల పాస్టర్లకు ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో 3వేల రూపాయలకు పైగా విలువైన నిత్యవసర వస్తువులు, 25 కిలోల బియ్యం, లీటర్ నూనె ప్యాకెట్, మిఠాయిలతో పాటు వంట సామాను కిట్టు లను ఫౌండేషన్ చైర్మన్ సమ్మీ గౌడ్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చర్చిల పాస్టర్లకు కిట్లను అందజేసి క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని సమ్మిగౌడ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాస్టర్‌ల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా, సాయం చేసే చేతులు మిన్న అన్న చందంగా సమ్మి గౌడ్ తాను సంపాదించిన ఆదాయంలో కొంత సమాజ సేవకు వెచ్చించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు విక్టర్ పాల్, జోసఫ్, సురేష్, ప్రభు జీవన్, మహేందర్, ఇశ్రాయేల్, సుధాకర్, ఫిలిప్, జాన్ వెస్లీ, ఎమ్మెస్ రత్నం, లాల్ సింగ్, పోలేపాక నాగరాజు, దేవరాజు ఈశ్వ ర్, నాగేల్లి దాసు,కంటిపూడి అరుణ్ కుమార్, ప్రవీణ్,కొండేటి కళాధర్,తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- నూతన చర్చి ప్రారంభోత్సవం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని నర్సతండ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన చర్చిని ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు బట్టల పంపిణీతో పాటు క్రిస్మస్ సోదరులకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో కూడా క్రిస్మస్ మైనార్టీ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, నర్సాతండ సర్పంచ్ గుగులోతు రాజు నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్, జనగామ మండలం సిద్దెంకి గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇంటా బయట ప్రశ్నించే వారి గొంతు నొక్కుతోందని, పార్లమెంట్లో జరిగిన సంఘటన గురించి నిలదీసినందుకు ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. కవులు, కళాకారులను గొంతు నొక్కే ప్రయత్నమే కాకుండా పార్లమెంటు సభ్యులను కూడా సస్పెండ్ చేయడం ఏమిటని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ధి రాములు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, చిర్ర హనుమంత రెడ్డిలతోపాటు సేవాదళ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కూనూర్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో 1992-93 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో గురువులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఆరు, ఏడు, ఎనిమిదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు సుమారు 40 వేల రూపాయల స్పోర్ట్స్ యూనిఫామ్‌ని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లుకి అందజేశారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇక్కడ విద్యాభ్యాసం చేసి వివిధ గ్రామాలలో, వివిధ ఉద్యోగాలలో స్థిరపడిన వారందరూ ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు, పూర్వ ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్ రావు, ఎల్లయ్య, ఉపాధ్యాయులు రవి, ఎస్ఎంసి చైర్మన్ ఎల్లాచారి, దాత రాజిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



పెరికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- సెక్రటరీ సుంకరీ ఆనంద్

నవతెలంగాణ-బచ్చన్నపేట

కుల అభివృద్ధి కొరకు పాటుపడాలనే ఉద్దేశంతో పెరికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర పెరిక కోపరేటివ్ సొసైటీగా ఏర్పడిందని సెక్రటరీ సుంకరి ఆనంద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇటీవల బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కేజీ వీల్స్‌తో ఢీకొట్టడంతో మండల కేంద్రానికి చెందిన బోడ కుంటి అంజయ్య సొసైటీ సభ్యుడు కావడంతో ఆయన చిత్రపటానికి సొసైటీ సభ్యులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా సొసైటీ పదివేల రూపాయల చెక్కును అందించామన్నారు. అలాగే అతని సభ్యత్వం తన భార్య పేరు మీద బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పెరిక కుటుంబీకులు తమ ఇంటిలోని ఒక సభ్యుడునైనా కోపరేటివ్ సొసైటీలో చేర్పించే విధంగా చూడాల న్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బ్యాంకును సైతం ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు ముత్తినేని వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్ధులు, యూత్ అధ్యక్షులు మల్యాల హరి నాథం, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు మంచాల వెంకటయ్య, పట్టణ ఉపాధ్య క్షులు దాచేపల్లి మల్లేశం, పెరిక సంఘ సభ్యులు కంటెం కరుణాకర్, ముద్దసాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పార్టీ బలోపేతం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాడుతున్న సీపీఎంను మండలంలో పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కళ్లెం గ్రామంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం చెన్నూరు ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా ఆందోళనలు పోరాటాలు చేపట్టాలని సూచించారు. ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు సమస్యలను పరిష్కరించాలని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనునిత్యం ప్రజల కోసం పోరాడే సీపీఎంను మండలంలో మరింత పటిష్టం చేసేందుకు అభివృద్ధికి తోడ్పడేలా పార్టీ గ్రామస్థాయి నాయకత్వం సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల బాధ్యులు తూటి దేవదానం, మండల కమిటీ సభ్యులు రాపోలు సమ్మయ్య, మబ్బు ఉప్పలయ్య, మబ్బు వెంకటేష్, ఎండి హతియా బేగం పాల్గొన్నారు.



సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

మరిపెడ ఎచ్‌వోగా నిమ్మతోట జీనత్



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా నిమ్మతోట జీనత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మరిపెడ పోలీస్ స్టేషన్ నందు ఎస్సై-1గా విధులు నిర్వహించిన దూలం పవన్ కుమార్ మహబూబాబాద్ హెడ్ కోటర్‌కు బదిలీపై వెళ్లారు. మరిపెడ2 ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జీనత్ ఆదివారం మరిపెడ-1 ఎస్సైగా నియమించారు. ఈ మేరకు ఆయన వెంటనే బాధ్యతలు స్వీకరించారు.

కాంగ్రెస్ నాయకునికి ఘన నివాళులు

నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని చిన్నబంజర తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజావాత్ హరిసింగ్ నాయక్ ఆకస్మిక మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం ప్రకటించారు.మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు హరిసింగ్ మృతదేహం పై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మండల నాయకులు బానోత్ హతిరాం నాయక్‌లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యం ధైర్యం అందించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో మాధవరావు, తేజవత్ శారదా, మోతిలాల్, సురేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

ఆయుర్వేద వైద్యంతో సకల రోగాలు నయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆయుర్వేద వైద్యంతో సకల రోగాలు నయ అవుతాయని, ఆయుర్వేద వైద్యం తోనే ఆయుషు ఉందని పకృతితోనే సకల వైద్యం అందుతుందని గ్రామ సర్పంచ్ ధర్మారపు శ్రీనివాస్ సుశ్రుత ఆయుర్వేద వైద్య ఫౌండర్ ఎనమాల రవి అన్నారు. మండలం లోని గోపాలగిరి గ్రామంలో ఆయుర్వేదంలో వైద్యం అందిస్తున్న రవి ప్రథమ ఆయుర్వేద సదస్సు నిర్వహించారు .ప్రస్తుత సమాజంలో రోజురోజుకు శాస్త్రీయ విధానం పెరుగుతున్న కొద్దీ ఆయుర్వేదాన్ని పట్టించుకోని పరిస్థితుల్లో యువ గ్రామీణ వైద్యుడు ఆయుర్వేదాన్ని ప్రజల్లోకి చేరవేస్తూ పూర్వ వైభవం తీసుకురావడానికి రవి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇంగ్లీష్ వైద్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రజలకు తక్కువ ఖర్చుతో ఇంటి పరిసరాల్లోని పకృతి మొక్కలను తీసుకొచ్చి వైద్యం అందించడం జరుగుతుందన్నారు గత సంవత్సర కాలంగా సేవలందిస్తున్న సందర్భంగా ప్రథమ ఆయుర్వేద సభను నిర్వహించడం జరిగింది సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పకృతిలో లభించే మొక్కలతో ఆయుర్వేదాన్ని తయారుచేసి అందించడంతో లాభాలు జరుగుతుందన్నారు. తొలుత ఆయుర్వేదంలో ముఖ్యమైన మొక్కలకు రావి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి జెండాను ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో కల్ప వృక్షం వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్టారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పద్మ, గ్రామీణ ప్రాంత మండల ఆర్ఎంపీ వైద్యులు వెంకన్న గౌడ్, వెంకన్న, ప్రకాష్, భీమయ్య, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన టీఎస్ టిటిఎఫ్ నాయకులు



నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్. మురళీ నాయక్‌ను ఆదివారం తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయకు ఉపాధ్యాయుల వివిధ సమస్యలను చట్టసభలో ప్రస్తావించి పరిష్కార దిశగా కృషి చేయాలని వారు కోరారు.



పెన్షనర్లను ఆదాయపు పన్ను నుండి మినహాయించాలి

- పెన్షనర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నారాయణ

నవతెలంగాణ-బయ్యారం

జీవన భృతి పొందుతున్న పెన్షనర్లు ఆదాయపు పన్ను నుండి మినహాయించాలని పెన్షనర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆ సంఘం మండల అధ్యక్షులు గుడి రాంప్రసాద్ అధ్యక్షతన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పెన్షనర్స్ డే లో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ...ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ చెల్లించాలని, ఈ.హెచ్.ఎస్ స్కీం కింద హెల్త్ కార్డుల పై కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, మూడు డి.ఆర్ లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే ప్రకటించాలని అన్నారు. జిల్లా కోశాధికారి మోహన్ రావు ప్రసంగిస్తూ..రిటైర్ పెన్షనర్ల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని అన్నారు. 1.7. 2023 నుండి పిఆర్సి అమలు చేయాలని, పెన్షన్ కమ్యూనికేషన్ మినహాయింపు 15 సంవత్సరాలకు బదులుగా 12 సంవత్సరములకే పరిమితం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, సత్తిరెడ్డి, కన్నయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పీవైయల్ అధ్వర్యంలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30,31 తేదీలలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పివైఎల్ గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలం లోని అంజనాపురం గ్రామంలో పాక లింగయ్య నగర్ లో నాలుగు మండలాల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు అ సంఘం మండల కార్యదర్శి బానోత్ మంగిలాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గార్ల, బయ్యారం,గుడూరు, ఇల్లందు మండలాల స్థాయిలో కబడ్డీ ,వాలీబాల్ పోటిలను 30వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల క్రీడా కారులు జీ సక్రు, సెల్ నెంబర్ 9989470999, బానోత్ మంగీలాల్ సెల్ నెంబర్ 7995255892,భరత్ సెల్ నెంబర్ 9398143820,చింత నరసింహారావు సెల్ నెంబర్ 9866266171,భూక్య రవి సెల్ నెంబర్ 970227971,గుడి బోయిన రమేష్ ,సెల్ నెంబర్ 9866811 859, హెచ్ గణేష్, సెల్ నెంబర్ 96 76 260 114 లను సంప్రదించి టీం పేరును రెండు రోజుల ముందే పేరు నమోదు చేయించు కోవాలని కోరారు.ఎంట్రీ ఫీజు 300 రూపాయలు గా నిర్ణయించామని కబడ్డీ మొదటి బహుమతి 8 వేలు, రెండవ బహుమతి 5 వేలు,వాలీబాల్ మొదటి బహుమతి వేలు, రెండవ బహుమతి 5 వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు.



అనారోగ్యంతో రేషన్ డీలర్ మైసయ్య మృతి

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మరిపెడ ఎస్సి కాలనీకి చెందిన రేషన్ డీలర్ భాషిపంగు మైసయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. మైసయ్య మృతదేహాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు, గంధసిరి అంబరీష, కృష్ణమూర్తిలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మైసయ్య మృత దేహానికి పూలమాలతో వారు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఏడెల్లి పరశురాములు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు బాసి పంగు రవి కిరణ్,ఎడెల్లి సైదులు, భాషిపంగు వెంకన్న, ఎడెల్లి ఉప్పలయ్య, భాషిపంగు నాగయ్య, భాషిపంగు వెంకన్న, గోల్కొండ వెంకన్న, భాషిపంగు సురేష్, భాషిపంగు కృష్ణ, మట్టే కాటయ్య, వీరబాబు తదితరులు ఉన్నారు.

సొంత రాజకీయాలు మానుకోవాలి

- రాజకీయ లబ్ధి కోసం చేసిన అనుచిత వాక్యాలు వెనుకకు తీసుకోవాలి
- ఎంపీటీసీ తమ్మడపల్లి రజిని కుమార్
- ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాంకాళి సలీం

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో శనివారం మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ మురళి నాయక్ క్రిస్మస్ సోదరులకు దుస్తుల పంపిణీ కొరకై ఇనుగుర్తి మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి అసత్య ప్రచారం చేశారు. కానీ అది సరికాదు అని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ దళిత నాయకులు ఎంపీటీసీ తమ్మడపల్లి రజిని కుమార్ గ్రామ ఉప అధ్యక్షులు దేవులపల్లి వెంకన్న మరియు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాంకాళి సలీమ్ అన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా డాక్టర్ మురళి నాయక్ ఇనుగుర్తి మండల కేంద్రంలో ముందుగా ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించగా గురుక్రీస్తు సంఘం మందిరంలోని పాస్టర్ వీరాచారి ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా వారి కోరిక మేరకు చర్చిలో క్రిస్మస్ కేకును కట్ చేసి తిరిగి ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణ నిర్వహించిన కార్యక్రమానికి వెళుతుండగా చర్చిలో ఉన్న కొంతమంది వృద్ధులు నడవలేని స్థితిని గుర్తించగా వారికి క్రిస్మస్ దుస్తులను ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అందజేశారు. కానీ ప్రోటోకాల్ ప్రకారం ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ రామ్మూర్తిని మరియు ఎంపీటీసీలకు అధికారులు సమాచారం అందజేశామని తెలిపారు. అయినా ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేసిన దానిపై సమాంజనం కాదని ఇట్టి అనుచిత వాక్యాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వం లో ఎమ్మార్వో ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమానికి వచ్చిన రాజ్యసభ సభ్యులు, మంత్రులు మరియు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అంబేద్కర్ కు కనీసం పూల మాల కూడా వేయకుండా దళితుడైన ప్రస్తుత సర్పంచ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కనీసం గుర్తుకు రాలేదు కానీ ఇనుగుర్తి సర్పంచ్ సొంత రాజకీయాల లబ్ధి కోసం పిఆర్ అంబేద్కర్ను హేళన చేసినట్లు మాట్లాడుతున్నారు. గిరిజన బిడ్డ అయిన డాక్టర్ మురళి నాయక్ ను అసత్య ప్రచారం మానుకోవాలని ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కురెళ్ళి సతీష్, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ బైరు అశోక్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న, జిల్లా నాయకులు కొట్టం మహేందర్ రెడ్డి, చిన్నాలకట్టయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుజ్జునూరి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి దేవులపల్లి వెంకటేశ్వర్లు, చట్టబోయిన యాకన్న, కొట్టం చరణ్, టౌన్ యూత్ అధ్యక్షులు గందు అజయ్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నాగేల్లి సుధీర్, ఎండి ఖలీల్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడి కోసం పోలీసుల గాలింపు చర్యలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

పోలీసు రికార్డులో మోస్ట్ వాంటెడ్ పర్సన్‌గా పరారీలో ఉన్న హసన్‌పర్తికి చెందిన నిందితుడు బల్సుకూరి వినయ్ అలీయాస్ రిచ్ కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టినట్లు ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఆదివారం నిందితుడు వినయ్ ఫోటోను మీడియాకు విడుదల చేశారు. క్రిమినల్ కేసుల్లో నిందితుడైన ఇతని ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిందుతుడు జయగిరి, హసన్‌పర్తి, మడికొండ, వంగపహడులో గల డ్రగ్స్ రాకెట్‌లో సంబంధం వున్న వ్యక్తులతో పరిచయం వున్నట్లు అనుమానిస్తున్నారు. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ వినయ్ సమాచారం తెలిసిన వారు హసన్ పర్తి ఇన్ స్పెక్టర్ ఫోన్ నెం.o918712685124 కు సమాచారం అందించి నిందితుడిని పట్టుకోవడంలో సహకరించాలని ఇన్ స్పెక్టర్ గోపి కోరారు.



ప్రమాదాలు జరగకుండా సమస్య పరిష్కరించాలి

- ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నుండి బయ్యారంకు ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెలుతున్న క్రమంలో కొత్తపేట గందంపల్లి వద్ద రోడ్డు పరిస్థితి అద్వాన్నంగా ఉండడంతో వాహనం దిగి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. జరుగుతున్న ప్రమాదాల గురించి, ప్రజల ఇబ్బందుల గురించి కాంగ్రెస్ నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత డిఈకి ఫోన్ చేసి విషయం వివరించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఏఈని పంపించి సమస్య పరిష్కరించాలని అన్నారు.

రైతుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు





రైతుల భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని ఆలేరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గన్న నాగయ్యకు మారుడి వివాహానికి హాజరై అనంతరం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాయని సత్యపాల్ రెడ్డి స్వగృహంలో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని కొన్ని రోజుల నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్యకర్తలు ఎంతో ఇబ్బందులకు ఎన్నో సమస్యలు ఎదుర్కొని నేడు పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటారని అన్నారు. త్వరలోనే మీకు సంబంధించిన భూమి సమస్యలు కూడా పరిష్కారం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని హామీ ఇచ్చి నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గన్న నాగయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చీకటి కిరణ్ అశ్విని పుత్రిక చీకటి సాయి ప్రియ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ మురళి స్వయానా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి సంబరాలు నిర్వహించారు. అనంతరం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్య పాల్ రెడ్డి స్వగృహంలో డాక్టర్ నాయక్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొద టిసారిగా ఆ గ్రామానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్, స్థానిక ఎంపీటీసీ షైనాజ్ నజీమ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాలేరు మల్లేశం, ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మా రెడ్డి, నైనాల ఎంపిటిసి గుట్టయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్, నాయకులు కోరే శ్రీనివాస్, ఎస్కే గౌస్, చీకటి కిరణ్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, వివిధ గ్రామాల సిఏలు, వివిధ గ్రామాల డీలర్లు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ శ్రమజీవుల అండ ఎర్ర జెండా

- పెట్టుబడిదారి వ్యవస్థను నిర్మూలించే కమ్యూనిస్టులదే రేపటి విశ్వం
- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



విశ్వ మానవాళి అసమానతలతో అణిచివేతలతో వివక్షతలతో రాచరిక వ్యవస్థలు కొనసాగే నేపథ్యంలో ప్రపంచ మానవాళికి కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఏర్పాటు ఒక వేగుచుక్కగా నిలిచింది 200 దేశాలలో 190 దేశాలకు కమ్యూనిస్టు శాఖలను ఏర్పాటు చేసుకొని మార్క్సిస్ట్ సిద్ధాంతంతో చైనా వియత్నాం క్యూబా నేపాల్ లాంటి దేశాలలో కష్ట జీవులైన శ్రమజీవుల యొక్క రైతు కూలి రాజ్యాలను ఏర్పాటు చేసి 300 కోట్ల ప్రజల్ని కమ్యూనిస్టు ప్రభుత్వాలు నడిపించడం అనే అటువంటిది రేపటి విశ్వం కమ్యూనిస్టులదే అనేదానికి నిదర్శనం అని భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పేర్కొన్నారు. ఆదివారము హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వార్షికోత్సవాన్ని హసన్‌పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించిన సమావేశమునకు నేదునూరి జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఒక్క శాతంగా ఉన్న పెట్టుబడిదారీ వర్గం 99 శాతంగా ఉన్న శ్రమ జీవుల కష్టార్జితాన్ని లాభం పేరుతో దోచుకుంటున్నారని దీనిని ఏదో ఒక రోజు కార్మిక వర్గం చైతన్యవంతమై పెట్టుబడిదారీ వర్గాన్ని కూలదోసి సోషలిజాన్ని నిర్మించుకోవడం అనివార్యమన్నారు. అందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26న భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించుకుంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు లౌకిక ప్రజాస్వామ్య శక్తుల్ని గెలిపించడంలో నియంతత్వాన్ని పాసిజాన్ని ఓడించి ప్రజలు విజయాలను సాధిస్తారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. దేశంలో మత, కుల, వర్గ, రహిత సమాజ ఏర్పాటు లక్ష్యంగా మార్క్సిజమే ఆయుధంగా కమ్యూనిజమే ధ్యేయంగా విప్లవ పోరాటాలు విజయవంతం అవుతాయన్నారు. అందుకు జాతీయ ప్రజాతంత్ర విప్లవంలో శ్రామికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, సకల శ్రమజీవులు ఉద్యమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయూ జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, హసన్‌పర్తి మండల సీపీఐ సహాయ కార్యదర్శి రేణిగుంట్ల రాజయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నేదునూరి రాజమౌళి, ఎల్లాపూర్ గ్రామ శాఖ కార్యదర్శి షేక్‌బాబు, బిఎస్ఎన్ఎల్ నా యకులు సాంబయ్య, ఏఐటియుసి, నాయకులు రేణిగుంట్ల దుర్గాప్రసాద్, ఎండి.రజాక్, శనిగరం కుమార స్వామి, నేదునూరి రాములు, గోపు బుచ్చిరెడ్డి, వెలిసోజు బుచ్చి రాములు, గోపరాజు భద్రయ్య పాల్గొన్నారు.



అరుణ కీర్తిపతాకరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం హసన్‌పర్తి పూర్వ విద్యార్థిని గంకిడి అరుణ కీర్తిపతాకరెడ్డిని కవి చక్ర బిరుదు, కవిత విభూషణ అవార్డుతో ఘనంగా సన్మానించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాగేశ్వరి కళాశాల ప్రాంగణంలో అంతర్జాల మాధ్యమం ద్వారా సలహాదారులుగా దాస్యం లక్ష్మయ్య, దాస్యం సేనాపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సరిత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఉభయ రాష్ట్రాల కవుల సమూహంలో అమెరికా నుంచి డల్లాస్ ఎక్సాస్ ప్రదేశాల నుంచి వచ్చిన తెలుగు కవులు పాల్గొన్నారు. నెట్ ప్రాంతానికి చెందిన గంకిడి అరుణ కీర్తిపతాక 800లకు పైగా కవిత్వాలను అందించినందుకు గాను ఈ అవార్డులు, సన్మాన కార్యక్రమం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్‌కు చెందిన రాధిక రచించిన వకుల్లవాసు ఉత్కర్ష ఉదయశ్రీ బండారు సుజాత, ఫర్హాన తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11న ఎంజేపీ 5వ తరగతి ప్రవేశ పరీక్ష

- 7200 సీట్ల భర్తీకి రంగం సిద్ధం
- వివరాలను వెల్లడించిన ఆర్‌సీఓ మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాత్మాజ్యోతిబా పూలే వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో పాటు సాంఘీక సంక్షేమ, ట్రైబల్ వెల్ఫేర్, జనరల్ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశమునకై ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆర్‌సీఓ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన నిర్వహించతలపెట్టిన ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభకనబర్చిన 7200 సీట్ల భర్తీకి రంగం సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 90 విద్యా సంస్థలున్నాయని అందులో బాలురకు 17, బాలికలకు 18 ప్రత్యేక విద్యా సంస్థలున్నాయని తెలిపారు. ఏంజేపీ బీసీ 35 విద్యా సంస్థలు, సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ 29, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ 21, టీఎస్ఆర్ఎస్ 5 విద్యా సంస్థలలో ప్రవేశాలు పొందగోరె అర్హులైన విద్యార్థులు 4వ తరగతి చదువుతున్న ఆసక్తి కలిగిన బాలబాలికలు ఆన్‌లైన్‌లో డిసెంబర్ 12వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు రూ.100 రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు.

వారాల కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలి

- వారాల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొరిగింజ శ్రీరాములు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారాల కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర వారాల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొరిగింజ శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చెంపాపేట్ బాలాజీ నగర్ కొరిగింజ శ్రీరాములు భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు గాజుల చంద్రశేఖర్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వారాల సంఘం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొరిగింజ శ్రీరాములు, కందుకూరి లక్ష్మీనారాయణలు 2024 వారాల కుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కుల సంఘాల మాదిరిగానే వారాల కుల సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరి చేసి పనుల వేగవంతానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థలసేకలణ పనులు పూర్తికాగానే భవన నిర్మానానికి ప్రయత్నాలు సాగుతాయన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల రాజులు మాట్లాడుతూ సంఘాన్ని ఓబీసీ జాబితాల్లో చేర్పించాలని, ఓబీసీ కమీషన్ ముందు హాజరై మన వాదనలు వినిపించి అందుకు కావలసిన డాక్యుమెంట్లతో మన వినతిపత్రాన్ని సమర్పించడం జరిగిందన్నారు. త్వరలో మన కులానికి ఓబీసీ జాబితాల్లో చేర్చే అవకాశం వుందన్నారు. సంక్రాంతి సందర్భంగా నిజామాబాద్ శాఖ రాష్ట్ర సమావేశం నిజామాబాద్‌లో నిర్వహించాలని కోరగా రాష్ట్ర సంఘం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపడం హర్షణీయమన్నారు. వరంగల్ జోన్ అధ్యక్షుడు నర్సింహారాములు మాట్లాడుతూ సంఘం భవననిర్మాణానికి రాష్ట్ర నాయకులు ప్రయత్నాలు మొదలుపెట్టాలని, స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ ఆడపిల్లకు జరుగుతున్న అన్యాయాలను మన పెద్దలు సుమోటోగా స్వీకరించి తగు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రతినిధి పాపిశెట్టి వెంకటేశం మాట్లాడుతూ ఓబిసి లేక మన పిల్లలు విద్యా ఉద్యోగ రంగాల్లో రాణించలేక తీవ్రంగా నష్టపోతున్నారని, కుల పెద్దలు మన కులాన్ని ఓబీసీ జాబితాల్లో చేర్పించాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి రమణయ్య మాట్లాడుతూ సంఘం అభివద్ధి పథంలో నడిపేందుకు కొన్ని సూచనలు నాలుగు పేజీల నివేదికను సమర్పించారు. న్యామల రమేష్ మాట్లాడుతూ సంఘం అభివద్ధిలో యవత పాత్ర ప్రధానమైనది యువత ముందుండి కార్యక్రమాలు నడిపించాలని కోరారు. అనంతరం 2024 సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారాల సంఘం రాష్ట్ర ప్రతినిధి గుండమీది రవీందర్, వారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటి మెంబర్ కందుకూరి సంజీవ్‌లు క్యాలెండర్ కమిటీని ప్రశంసించి మరికొన్ని అంశాలను క్యాలెండర్‌లో చేర్చి వచ్చే సంవత్సరం డైరీ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గడపకు డిశంబరు 31లోగా క్యాలెండర్ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారాల సంఘం రాష్ట్ర నాయకులు గాజుల చంద్రశేఖర్, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



తాడ్వాయి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కోటే రమేష్ ఎన్నిక

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక ఆదివారం ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈఎన్నికల్లో అధ్యక్షునిగా కోట రమేష్ (సాక్షి)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోటే రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారుల సహాయసహకారాలతో ముందుకు సాగుతామన్నారు. ఈకార్యక్రమంలో కోకిల సారయ్య, బండారు లక్ష్మయ్య, తమ్మల్ల సమ్మయ్య గౌడ్, చింతల దేవేందర్, చల్లగొండ శ్రీకాంత్‌రెడ్డి, తిర్వాయిముడీ పురుషోత్తం జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు కోట రమేష్ ను బోకే ఇచ్చి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

మేడారంలో భక్తుల సందడి

నవతెలంగాణ-తాడ్వాయి



వనదేవతల దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడంతో మేడారంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవుదినం కావడం భక్తులు వేలాదిగా దూర ప్రాంతాల నుండి భక్తులు తల్లుల దర్శనానికి పిల్లా పాపలతో తరలివచ్చారు. తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్‌ఘడ్ మహారాష్ట్ర నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల గద్దెలకు చేరుకొని పూలు, కుంకుమ, బంగారం, కొత్త బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు. వేలాది మంది భక్తుల రాకతో ఆదివారం మేడారం పరిసరాలు భక్తులతో జనసంద్రంగా మారాయి.

ఉత్తమ మహిళ ఉద్యోగుల ఎంపిక

నవతెలంగాణ-మల్హర్ రావు

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542. జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్‌ల ఆదేశాల మేరకు కాళేశ్వరం జోన్ మల్హర్ మండలంలో వివిధ శాఖలకు చెందిన 20 మందిని ఉత్తమ మహిళ ఉద్యోగులను ఎంపిక చేసినట్లుగా ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్, జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడారు. ఎంపికైన మహిళ ఉద్యోగులకు జనవరి 3న మహనీయురాలు సావిత్రీబాయి పూలే 194 జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంస పత్రాలు, మెమోంటోలు అందజేయడం జరుగుతుందన్నారు.

ఎంపికైన ఉద్యోగులు వీరే..

కొయ్యూర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుళ్ళుగా విధులు నిర్వహిస్తున్న సుధారాణి, రోజా, సౌజన్య, శిరీష, రమాదేవి, వ్యవసాయ శాఖ నుంచి ఏఈఓ లు శిరీష, మనీషా, అనూష, ఐసిడిఎస్ నుంచి అంగన్ వాడి టీచర్లు పద్మ, అన్నపూర్ణ, రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు సరితా, వెన్నెల, సునీత, ఆరోగ్య శాఖ నుంచి ఏఎన్ఎంలు సరిత, సాధన, రాజేశ్వరి, ఫారెస్ట్ శాఖ నుంచి బీట్ అధికారులు వనజ, పద్మ, పంచాయతీ రాజ్ నుంచి పారిశుధ్య కార్మికురాలు అక్కపాక ఓదెమ్మలు ఎంపికయ్యారని వారికి ఆదివారం ఆహ్వాన పత్రాలు అందజేసినట్లుగా తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులపై రౌడీషీట్ నమోదు చేయడం రాజకీయ కక్ష సాధింపు

నవతెలంగాణ-మహాముత్తారం



బీఆర్ఎస్ నాయకులపై రౌడీషీట్ ఓపెన్ చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్య అని మహాముత్తారం మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి అన్నారు. ఆదివారం మహాముత్తారంలో పత్రిక విలేకరుల సమా వేశంలో మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి మాట్లాడుతూ మాజీ జెడ్పీటీసీ మందల రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ వెల్మరెడ్డి, అనిల్ రెడ్డిలపై కక్షపూరితంగా కావాలనే కాంగ్రెస్ పార్టీ రౌడీ షీటర్ కేసు ఓపెన్ చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీస్ ప్రజలకు అందుబాటులో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉందన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజులైనప్పటికీ మండలంలో స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామనే భయం కొద్ది మానాయకులపై కక్షపూరితంగా కేసులు పెట్టించారన్నారు. ఇలాంటి చర్యలకు భయపడేది లేదని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. తక్షణమే రౌడీషీటర్‌ను ఉపసం హరించుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడు తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు బౌతు సుజాత, పాగే స్వర్ణలత, కస్తూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీమల్లికార్జునస్వామి బోనాల జాతర ప్రారంభం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండలంలోని బెళుగూరు గ్రామంలో ఆదివారం మల్లికార్జున స్వామి బోనాలు ప్రారంభమయ్యాయి. ఉదయం దేవతా మూర్తుల విగ్రహాలను ఒగ్గు పూజారులచే గోదావరి నదిస్నానం ఆచరించి దేవాలయంలో ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం పందిరి పట్నాలు వేసి అత్యంత వైభవంగా మల్లికార్జున స్వామి బోనాల జాతర ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల సమ్మక్క రాజయ్య, చైర్మన్ ములకల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సల్ల పద్మ ఓదేలు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. సోమవారం అత్యంత వైభవంగా బోనాలు గుడి చుట్టూ తిరగడంతోముఖ్యఘట్టం ముగుస్తుంది.

ఎమ్మార్పీఎస్ గద్దె కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని హనుమాన్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెను జేసీబీ సహాయంతో కూల్చిన కుంట సదిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్, ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, దండోరా నాయకులు ఆందోళన, నిరసన చేపట్టారు. అనంతరం కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా మాట్లాడారు. ఈనెల 22న జేసీబీతో మాదిగ దండోరా గద్దెను అక్రమంగా కుంట సది కూల్చినట్లుగా తెలియడంతో అతన్ని మర్యాదపూర్వకంగా అడుగగా తమను దుర్భషలాడినట్లుగా వాపోయారు. గద్దెను కూల్చి, దుర్భాషలాడిన అతనిపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో సారయ్య, సమ్మయ్య, సాత్విక్, రమేష్, రాజయ్యలు పాల్గొన్నారు.

కుదురుపల్లి అటవీ ప్రాంతంలో క్షుద్ర పూజల కలకలం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని కుదురుపల్లి అటవీ ప్రాంతంలో క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి గుడ్డతో తయారు చేసిన బొమ్మ చెట్టుకు కట్టి ఇనుప చువ్వలతో కొట్టి ఉండడం, పసుపు, కుంకుమ మంత్రతంత్రాలతో చేసిన ఆనవాళ్ళ భయాందోళనకు గురి చేస్తున్నాయి. అటవీ ప్రాంతంలో నిర్వహించిన క్షుద్ర పూజల నేపథ్యంలో గుప్తనిధుల కోసమా లేక చేతబడి చేశారా స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అటువైపుగా వెళ్ళడానికి ప్రజలు భయపడుతున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని ఏంపేడు గ్రామానికి చెందిన మ్యాడగొని శ్రావణ్, పెద్దంపల్లి గ్రామానికి చెందిన బొల్లికొండ ఆకాష్‌లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కాగా ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమరయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్, ప్రధాన కార్యదర్శి యశ్వంత్, బీసీ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్, మండల నాయకులు చిరంజీవి, స్వామిరావు, కిరణ్‌రావు, మొగిలి, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఐఎన్‌టీయూసీ మేనిఫెస్టో ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తుంది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఐఎన్‌టీయూసీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-కోల్ బెల్ట్:



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు హామీ ఇచ్చి నెరవేరుస్తున్న క్రమంగానే కాంగ్రెస్ పార్టీ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను కూడా ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ సంఘం చేసిన దురాగతాలను, కార్మికుల పట్ల వ్యవహరించిన నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం పాటు కెసిఆర్ ప్రభుత్వానికి, తెలంగాణలో అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన టీబీజీకేఎస్‌కు ప్రజలు, కార్మికులు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని కెసిఆర్ ఫ్యామిలీ, సింగరేణిని టీబీజీకేస్ నాయకులు కలిసి అప్పుల పాలు చేసి, దివాలా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కెసిఆర్ పాలనపై విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకొని పట్టం కట్టిన విధానం, అందులోనూ కోల్ బెల్ట్ ప్రాంతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ని కూడా గెలిపించకపోవడం ఆలోచించాల్సిన విషయమన్నారు. కాంగ్రెస్ దెబ్బకు బీఆర్ఎస్ ఖంగుతిన్నట్లు ఐఎన్‌టీయూసీ దెబ్బకు టీబీజీకేఎస్ వెలవెలబోతుందని దానిలోని కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలు ఐఎన్‌టీయూసీలోకి వలసలు రావడమే ఐఎన్‌టీయూసీ గెలుపుకు సూచికన్నారు. టీబీజీకేఎస్ దాదాపు ఖాళీ అయిందని బిల్డింగ్ మాత్రమే మిగిలిందని వ్యంగ్యంగా అన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలలో గెలిచాక ఐఎన్‌టీయూసీ మేనిఫెస్టోలోని అంశాలైన ప్రతి కార్మికునికి 250 గజాల ఇంటి స్థలం, వడ్డీ లేని రూ.20 లక్షల రుణం, మెడికల్ అని ఫిట్ సులభతరంగా అయ్యే పరిస్థితి, సంక్షేమ పథకాలు, ఉద్యోగ భద్రత, ప్రైవేటీకరణ నిలుపుదల, కార్మికుల మారు పేర్ల క్రమబద్దీకరణ, సింగరేణి పాఠశాలల పటిష్టత, ఏరియా హాస్పిటల్‌లో వైద్యుల కొరత, సౌకర్యాల మెరుగుదల కోసం ఖచ్చితంగా కృషి చేస్తారని, అమలు చేస్తారని, కార్మికులందరూ విజ్ఞతతో ఆలోచించి ఐఎన్‌టీయూసీ గడియారం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. భూపాలపల్లి ఏరియా లోని వివిధ గనులు , డిపార్టుమెంట్ల నుండి ఆయా విభాగాల ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీల ఆధ్వర్యంలో వివిధ సంఘాలకు చెందిన సుమారు రెండు వందల మంది నాయకులు, కార్యకర్తలు ఐఎన్‌టీయూసీలో చేరగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు వారందరికీ కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆకుల మహేందర్, సీఈఆర్ క్లబ్ సెక్రటరి సిరిమిల్ల శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసీ విద్యార్థి సంఘం (ఎఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షులు రవికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-తాడ్వాయి

ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొప్పుల రవి ని రెండవసారి ఎన్నికైనందుకు బొకే సమర్పించి, శాలువాలు కప్పి తుడుం దెబ్బ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు ఆదివారం మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్‌లో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ సమస్యలపై, విద్యార్థి సమస్యలపై విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. అందుకు ఆయన సేవలను గుర్తించి రెండవసారి కూడా ఎఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులుగా పట్టం కట్టామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అధ్యక్ష పదవి కట్టబెట్టిన ఆదివాసి సమాజానికి తుడుం దెబ్బ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ నేను నిరంతరం ఆదివాసి విద్యార్థుల గురించి, ఆదివాసి సమాజం గురించి పోరాడుతానని తెలిపారు. ఈకార్యక్రమంలో మేడారం సర్పంచ్ చిడం బాబురావు, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, సిద్దబోయిన స్వామి, సమ్మక్క పూజారి, అరేం లచ్చు పటేల్, పులశే బాలకృష్ణ, పోడెం శోభన్, కొప్పుల జగన్, నల్లెబోయిన లక్ష్మణ్ రావు, పాయం కోటి, ఆదివాసి మ్యూజియం అసిస్టెంట్స్ క్యూరేటర్ కుర్సం రవి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కోల్ బెల్ట్:



ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో భాగంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి కార్మికుల కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బందు సాయిలు రథసారథులుగా కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కార్మికులను కలిసి ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి యూనియన్ ను గెలిపించాలని అభ్యర్థించారు. వారు కరపత్రాలు పంచుతూ వారి మేనిఫెస్టోలోని అంశాలైన కార్మికులకు సొంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలం, రూ.30 లక్షల వడ్డీ లేని రుణం, కార్మికుల మారుపేర్ల క్రమబద్దీకరణ, కార్మికులు ప్రస్తుతం నివసిస్తున్న క్వార్టర్లు వారికే సొంతంగా అలాట్‌మెంట్ అయ్యేలా చర్యలు, కొత్త బొగ్గు బావుల తవ్వకాలు చేపట్టి సింగరేణి భవిష్యత్తును కాపాడేలా కృషి చేస్తామని, సింగరేణి ఏరియా హాస్పిటల్స్ లో స్పెషలిస్ట్ డాక్టర్ల కొరతను, సౌకర్యాల కొరతను తీర్చేందుకు ప్రయత్నిస్తామని, సింగరేణి కార్మికుల పిల్లల చదువు నిమిత్తం పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ తో విద్యాబోధన జరిగేలా చొరవ చూపిస్తామని, డిపెండెంట్ ఉద్యోగుల వయసు 35 నుండి 40 కి పెంచుతామని, మహిళా ఉద్యోగులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని కృషి చేస్తామని వివరించారు. కార్మికులంతా మంచి మనసుతో ఆలోచించి ఒక్కసారి సిఐటియు కీ ఒక అవకాశం ఇచ్చి మార్పుకు శ్రీకారం చుట్టాలని అభ్యర్థించారు.

మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఎట్టి వెంకన్నకు ఇవ్వాలి



ఆదివాసి సంఘాల ఐక్యవేదిక

నవతెలంగాణ -తాడ్వాయి

ఎన్పీడీసీఎల్ డీఈ, విద్యావేత్త ఎట్టి వెంకన్న కు మహబూబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థానం ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆదివారం మేడారంలో ఆదివాసి ఐక్యవేదిక సంఘాల నాయకులు వనదేవతలకు పూజలు నిర్వహించి మద్దతు తెలిపారు. ఐటీడీఏ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఐక్యవేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావేత్త డిఈ వెంకన్న ఆదివాసి సామాజిక వర్గానికి, ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ప్రజల్లో మమైకమై గ్రామాలలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలక వ్యక్తిగా ఎన్నో సేవలు అందించారని పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో కీలక ఉద్యోగంలో ఉంటూ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, కాంగ్రెస్ పార్టీ కూడా ఆయన సేవలు మరువలేనివన్నారు. ఇలాంటి విద్యావేత్త అయిన ఎట్టి వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వాలని వన దేవతల సాక్షిగా తీర్మానించారు. ఈకార్యక్రమంలో ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు పొడెం రత్నం, బాబు, చింత కృష్ణ, అర్రెం లచ్చు పటేల్, సామాజిక న్యాయవేదిక మహిళా అధ్యక్షురాలు మడే పూర్ణిమ, సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, చిడం బాబురావు, ఉద్యోగుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మడే భిక్షపతి, ఆదివాసి సేన నాయకులు సాయిబాబు, తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసి మహిళా నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన ప్రార్థన మందిరాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



క్రీస్తు పుట్టినరోజు అయినా క్రిస్మస్ వేడుకలకు మండల వ్యాప్తంగా క్రైస్తవ ప్రార్థన మందిరాలు ముస్తాబయ్యాయి. ఆదివారం మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పస్రా వంటి పెద్ద పెద్ద గ్రామాలలో చర్చిలను క్రైస్తవ సోదరులు రంగురంగుల విద్యుత్ దీపాలతో పేపర్లతో అలంకరించారు. పశువుల పాకలో ప్రభువైన ఏసుక్రీస్తు జన్మించిన విధంగా పశువుల పాకలను నిర్మించి మేరీ మాత, బాల యేసుతో కూడిన చిత్రాలను ఏర్పాటు చేసి చూసేవారికి వాస్తవాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపేందుకు చేసిన అలంకరణలు ఆహా అనిపించాయి. ఆదివారం ఉదయం నుండి కొన్ని ప్రార్థన మందిరాలలో రాత్రి నుండి మరికొన్ని ప్రార్థన మందిరాలలో క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ వేడుకలను మత గురువులు ప్రారంభించారు. రాజకీయంగా కూడా ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా, వాట్సాప్ లో క్రైస్తవ సోదరులు, సోదరులకు బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలుపుకోవడమే కాక బ్యానర్లను ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు.

రూ.రెండు లక్షల యాభైవేల ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్ రావు

మంథని నియోజకవర్గంలోని సిరిపురం (బెస్తపల్లి) చెందిన అరిపెల్లి సరితా అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరిరింది. వైద్య ఖర్చుల కోసం సహాయ నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులు మంత్రి శ్రీదర్ బాబును ఆశ్రయించారు. ఇందుకు మంత్రి దుద్దిళ్ల రూ.2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఆదివారం ఆసుపత్రి సహాయకులు బాధిత కుటుం బానికి ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు.ఇందుకు మంత్రికి బాధిత కుటుంబ స భ్యులు కతజ్ఞతలు తెలిపారు.

మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యుడు బైరపాక వెంకటేష్ గతవారం అకాల మృతి చెందగా వెంకటేష్ తల్లిదండ్రులైన సుగుణ-సాంబయ్యలకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో క్వింటాల్ బియ్యం బస్తాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, సామర్ల నాగరాజు, కొయ్యల గౌతమ్ గౌడ్, తోట నవీన్ కుమార్, ఆరెల్లి ఓంకార్ గౌడ్, పుప్పాల శివ, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పేదలకు దుస్తుల పంపిణీ.. అన్నదానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

సెమీ క్రిస్మస్ సందర్భంగా పేద ప్రజలకు దుస్తులు, రగ్గులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాస్టర్ ప్రేమ్ రాజ్ తెలిపారు. ఆదివారం మండలంలోని జనగలంచ ప్రాంతంలోని 200 మంది గుత్తి కోయలకు చలికి తట్టుకునే విధంగా రగ్గులు, అన్నదాన కార్యక్రమాన్ని కర్మేలు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో పాస్టర్ ప్రేమ రాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రేమ్ రాజ్ దైవజనులకు ప్రభువైన యేసు ప్రవచనాలను వినిపించారు. ఏసుప్రభు పుట్టిన రోజు సందర్భంగా ఈసెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రేమతో జయించలేనిది అంటూ ఏమీలేదని, హింసను విడనాడి అహింస ఆ మార్గంలో పయనిస్తూ, సత్యమునే పలుకుతూ ప్రభువు సూచించిన మార్గంలో నడుస్తూ దేవుడు మనకు అందించిన మానవ జన్మను సార్థకం చేసుకోవాలన్నారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా దేవుని సువార్తను వినిపించనున్నట్లు తెలిపారు. ప్రభువైన యేసు సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ సమాజానికి సేవ చేసే విధంగా జీవించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాస్టర్ ప్రేమ్‌రాజ్‌తో పాటు కుటుంబ సభ్యులు, అనుచరులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

క్రిస్మస్ కానుకల పంపిణీ..



క్రిస్మస్ పండగ సందర్భంగా మండలంలోని క్రైస్తవ సోదరులకు ప్రభుత్వ క్రిస్మస్ కానుకలను డిప్యూటీ తహసిల్దార్ మమత పంపిణీ చేశారు. మండల కేం ద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో ఆదివారం మండల వ్యాప్తంగా ఉన్న 125 మంది క్రైస్తవ సోదర కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా వచ్చిన కానుకలను ఆయా క్రైస్తవ సంఘాల మత పెద్దలకు డిప్యూటీ తాహసిల్దార్ జె మమతా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తహసీల్దార్ కార్యాలయం తరపున తెలియపరుస్తున్నామని, ప్రభుత్వం అందించిన క్రిస్మస్ కానుకలను సద్వినియోగం చేసుకొని క్రిస్మస్ పండుగను ఆడంబరంగా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు రాజేందర్, సుధాకర్ లతోపాటు క్రైస్తవ సంఘ మత పెద్దలు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన దెబ్బట ఓదమ్మ (112) వృద్ధురాలు ఆదివారం ఉదయం మృతి చెందింది. ఓదమ్మ రాత్రి వరకు చాలా యాక్టివ్ గా ఉందని మృతురాలు మనుమడు కారోబార్ గట్టయ్య తెలిపాడు. దీంతో ఆగ్రామ సర్పంచ్ ఆలూరి కుమారస్వామి స్వయంగా డప్పు కొట్టుకుంటూ ఆ వృద్ధురాలును గ్రామస్తుల సహాయంతో దహన సంస్కారాలు నిర్వహించారు.


వనదేవతలను దర్శించుకున్న బీజాపూర్ జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతలను ఆది వారం సరిహద్దు రాష్ట్రమైన చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామ్ కోటి, అక్కడి వైద్య సిబ్బందితో కలిసి వనదేవతలను దర్శించుకున్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో ఆదివాసీ సంప్రదాయ ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు శాలువాలు కప్పి అమ్మ వారి ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ మేడారంలోని వనదేవతలను దర్శించు కోవడం మహాభాగ్యంగా గర్విస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గొంది సత్యనారాయణ, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ పికే సాహు, హనుమకొండ బ్రాంచ్ ఎల్ఐసి అసిస్టెంట్ మేనేజర్ చేల సత్యం తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ధర్నా

నవతెలంగాణ-రేగొండ



గురుకుల పాఠశాలలో తమ పిల్లలకు పురుగుల అన్నం పెడుతున్నారని ఆరోపిస్తూ ఆదివారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలుర పాఠశాల ఎదుట పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. అన్నంలో, కూరల్లో పురుగులు వస్తున్నాయని, ఆరోగ్య సమస్యలు ఏర్పడితే ప్రిన్సిపాల్ షీలా రమణి ఏమాత్రం పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. ట్రాఫిక్ జామ్ కావడంతో రేగొండ రెండవ ఎస్ఐ మాధవ్ ధర్నా వద్దకు వచ్చి ప్రిన్సిపాల్ తో మాట్లాడుతానని, ఉన్నతాధికారులకు చెప్తానని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాధానం చెప్పి ధర్నాను శాంతింపజేశారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ శీలా రమణిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికమైన భోజనం అందించాలని, గుణాత్మకమైన విద్యను అందించాలని కోరారు. ఉన్నతాధికారులు విచారణ చేపట్టి గురుకుల పాఠశాలలో కూరగాయల కాంట్రాక్టర్‌ను, క్యాటరింగ్ కాంట్రాక్టర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. వారానికి ఒకసారి ఉన్నతాధికారులు గురుకుల పాఠశాలను తనిఖీ చేయాలని కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన బొల్లికొండ ఆకాష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందడం జరిగింది. కాగా ఆదివారం ఆదర్శ జీప్, టాటా ఏసీ జిల్లా, మండల యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి 18 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెసరు రాజేష్, గౌరవ అధ్యక్షుడు గునిగంటి మహేందర్, మండల అధ్యక్షుడు జంగ మధుకర్, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, యూనియన్ మండల నాయకులు రాజు, చందు, వెంకటేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.